మంగపేట : మిర్చి ప్రాసెస్ యూనిట్ వద్ద అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

మెరుగైన వైద్య సేవలందించాలి

ములుగు కలెక్టర్ దివాకర

ఏటూరునాగారం/ మంగపేట, జనవరి 18 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం సాయంత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. లేబర్ రూమ్, రోగులకు వైద్యం అందించే వార్డులు, గైనిక్ వార్డులను పరిశీలించి ఓపీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. రైతులకు మెరుగైన సేవలను అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్‌కు సూచించారు. మంగపేట మండలకేంద్రంలో ఆదివాసీ సమ్మక్క-సారలమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ సందర్శించి వృత్తి స్వచ్ఛంద సంస్థ అధికారులతో మాట్లాడి యూనిట్ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకొని, సూచనలు చేశారు. నిర్మాణ దశలో ఉన్న మంగపేట బస్టాండ్‌ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బస్టాండ్ ఆవరణలో వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం కేజీబీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో భద్రునాయక్, ఏవో చేరాలు, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు ఉన్నారు.

సర్వేలో వేగం పెంచాలి : కలెక్టర్ రాహుల్ శర్మ

టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

కృష్ణకాలనీ, జనవరి 18 : సర్వే పూర్తి చేయడానికి రెండు రోజుల సమయమే ఉందని, సర్వే లో వేగం పెంచాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సర్వేపై శనివారం రెవెన్యూ, పంచాయతీరాజ్, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. సర్వేలో తప్పులు లేకుండా భాద్యతగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీవో రవి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన శిలా ఫలకం ధ్వంసం

ఏటూరునాగారం, జనవరి 18 : మండలంలోని దొడ్ల-మల్యాల గ్రామాల మధ్యలోని జంపన్నవాగుపై రూ.9.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు గత ఏడాది మార్చి16న మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అయితే ఇక్కడ వేసిన శిలాఫలకం ధ్వంసమైంది. ఎవరైనా ధ్వంసం చేశారా? లేక ఏదైనా తగిలి ధ్వంసమైందా అనే విషయం చర్చనీయంశంగా మారింది.

ధ్వంసమైన శిలాఫలకం

రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది

- కార్యకర్తలకు అండగా ఉంటా..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



14వ వారు నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, జనవరి 18 : రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, కార్యకర్తలు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి 14వ వార్డు జంగేడులో పార్టీ నాయకులతో ఆయన వార్డు సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పెడుతున్న ఇబ్బందులను కార్యకర్తలు గండ్ర దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ తాటాకు చప్పులకు భ యప డేది లేదని, ఇక నుంచి నిరంతరం పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. బైపాస్ రోడ్డును గతంలో తాను మంజూరు చేయించానని, ప్రస్తుత ఎమ్మెల్యే పనులు ప్రారంభించేలా ప్రజలు, రైతులు ప్రభుత్వంపై పోరా టం చేయాలన్నారు. అలాగే సుభాష్ కాలనీ అంగడి మైదానంలో జంగేడు - భూపాలపల్లి గెట్ టుగెదర్-2025 క్రికెట్ పోటీలను గండ్ర ప్రారంభించి మాట్లాడారు. గత సంవత్సర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒక్కరూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భూపాలపల్లిలో 5కే, 10కే రన్ నిర్వహించామని, దురదృష్టవశాత్తు దానిని కొనసాగించలేకపోయామన్నారు. ఈ వేదిక ఉన్న ప్రదేశం ఒక్కప్పుడు కంప చెట్లతో ఉండేదని, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, పనులు కూడా ప్రారంభించినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నత్త నడకన సాగుతున్నాయన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన గోపు రాజిరెడ్డి, మనోహర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తండ్రి గోపు లచ్చిరెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో గండ్ర పాల్గొని లచ్చిరెడ్డి చిత్ర పట్టం పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, కౌన్సిలర్లు కొత్త హరిబాబు, దార పూలమ్మ, ఆకుదారి మమత, ముంజంపల్లి మురళీధర్, మంగళపల్లి తిరుపతి, కో ఆప్షన్ నెంబర్ దొంగల ఐలయ్య, నాయకులు సిద్ధు, బీబీ చారి, బండారి రవి, లట్ట రాజబాబు, బాలరాజు, మోత రాజు, మహేందర్, అశోక్, ప్రవీణ్, బాబర్ బాషా, అనిల్ కుమార్, శ్రీకాంత్ పటేల్, భాస్కర్, కొలిపాక రవి, కటకం సారంగపాణి, విద్యాసాగర్, పట్టాపురం శ్రీనివాస్, శివరాజ్, కుసుమ రాయమల్లు, మనోహర్, మహిళా అర్బన్ అధ్యక్షురాలు తిరుపతమ్మ పాల్గొన్నారు.

20లోపు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

గణపురం : లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలిస్తున్న వినయ్‌కృష్ణారెడ్డి

గణపురం/ కృష్ణకాలనీ/ వెంకటాపూర్, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ క్షేత్ర స్థాయి పరిశీలనను ఈ నెల 20 లోపు పూర్తిచేయాలని జిల్లా ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం గణపురం మండలం లక్ష్మిరెడ్డిపల్లి, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, వెంకటాపూర్ మండల నర్సాపూర్ గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, ఇందిమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితా సర్వే, సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను వారు పరిశీలించారు. అర్హులు తప్పిపోకుండా చూడాలని సూచించారు. సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని, 21 నుంచి 24 వరకు గ్రామసభల నిర్వహణకు సన్నద్ధం కావాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభల్లో జాబితాను చదివి వినిపించనున్నట్లు చెప్పారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26న ప్రభుత్వం నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. వెంకటాపూర్ మండలంలం నర్సాపూర్‌లోని ఆయా సర్వే నంబర్లలోని రైతుల పట్టా భూములు, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, గణపురం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ అసోద కుమారస్వామి, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, ఆర్ఐ రహమాద్ పాషా, జూనియర్ అసిస్టెంట్ మేరుగు అశోక్, సర్వేయర్ నిరంజన్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, ములుగు ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్లు విజయభాస్కర్, గిరిబాబు, ఏవో శైలజ, ఏఈవో శ్రీనివాస్ ఉన్నారు.

సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

కాటారం: మిల్లు స్థలాన్ని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

కాటారం/ మహదేవపూర్/ పలిమెల, జనవరి 18 : సాగుకు యోగ్యంగా లేని భూములను పకడ్బందీగా గుర్తించాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం బయ్యారం, అంకుసాపూర్, మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో చేపట్టిన సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు, పలిమెల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ భవన స్థలం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులు, సర్వేను ఆమె పర్యవేక్షించారు. అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగులో లేని భూములను గుర్తించి వాటి వివరాలు గ్రామసభల్లో ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఆమోదం పొందాలన్నారు. ప్రజలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అలాగే కాటారం మండలంలోని బయ్యారం, అంకుసాపూర్, ఆదివారంపేట, వీరాపూర్, ప్రతాపగిరి, విలాసాగర్ జీపీల పరిధిలో సంక్షేమ పథకాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ డీఈఈ సాయిలు, ఏఈ రవీందర్, కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో వీరస్వామి, డీటీ రామ్మోహన్, ఏవో పూర్ణిమ, ఏపీవో వెంకన్న, ఆర్ఐ వెంకటయ్య, టీఏలు మనోజ్, శ్రీనివాస్, రవళి, రవి, కార్యదర్శులు శంకరయ్య, సునీత, నవ్యశ్రీ, విజయలక్ష్మి, ప్రసన్న, వంశీకృష్ణ, ఏఈవోలు ఆస్మా, సరిత, రాజన్న, దీపక్ రెడ్డి, దివ్యజ్యోతి, రెవెన్యూ సిబ్బంది రమాదేవి, శేఖర్, శ్రీనివాస్, సతీశ్, లక్ష్మణ్, మహదేవపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు అంగోత్ సమ్మయ్య, రమేశ్, మహేశ్, దామోర్‌రెడ్డి, అంజలి, సృజన్, సతీశ్, సత్యనారాయణ, పలిమెల ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్గీకరణకు అడ్డుపడుతున్న శక్తులను తిప్పి కొడుదాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

కృష్ణకాలనీ : భూపాలపల్లిలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ములుగురూరల్/ కృష్ణకాలనీ, జనవరి 18 : ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న శక్తులను మాదిగలు తిప్పి కొట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. శనివారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సన్నాహక సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వెయ్యి గొంతులు, లక్ష డప్పుల సన్నాహక సభను మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయం మేరకు వర్గీకరణ జరుగుతుందనుకున్న సమయంలో కొన్ని శక్తులు అడ్డు పుల్ల వేస్తున్నాయని, వారి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం సాగుతున్న పోరాటంలో భాగంగా నిర్వహించతలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు డప్పుతో హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇన్‌చార్జి, జాతీయ నాయకుడు ఇరుగు పైడి, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీశ్, సాంస్కృతిక సారథి రాష్ట్ర నాయకుడు గోల్కొండ బుచ్చన్న, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, ఉపాధ్యక్షుడు మరాఠి రవీందర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, నాయకులు వేముల శ్రీనివాస్, గాజుల భిక్షపతి, బొల్లిబాబు, దోర్నాల సారయ్య, నోముల శ్రీనివాస్, సురేశ్, చద్రయ్య పాల్గొన్నారు.

ప్రశ్నపత్రం 20 నిమిషాలు ఆలస్యం

ఇబ్బందులు పడిన నవోదయ పరీక్ష విద్యార్థులు

ములుగురూరల్/ వెంకటాపురం (నూగూరు), జనవరి18 : ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బండారుపల్లి మోడల్ పాఠశాలలో శనివారం జరిగిన నవోదయ పరీక్షలో విద్యార్థులకు ప్రశ్నపత్రం 20 నిమిషాలు ఆలస్యంగా ఇచ్చారు. ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో 153 మందికి 108 హాజరు కాగా, 45 మంది గైర్హాజరయ్యారు. మోడల్ పాఠశాలలో192 మందికి గాను 168 మంది హాజరు కాగా, 24మంది గైర్హాజరయ్యారు. నిబంధనల మేరకు ఉదయం 10:30 గంటలకు పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించాల్సి ఉండగా 10:45కు అనుమతించారు. 10:30 నుంచి 11:30 వరకు విద్యార్థులకు రూల్ నంబర్ బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాల్సిన ఇన్విజిలేటర్లు ఆలస్యంగా సెంటర్లలోకి అనుమతించడంతో 11:50 వరకు విద్యార్థుల బబ్లింగ్ విధానానికి సమయం వృథా అయింది. 20 నుంచి 30 నిమిషాల వరకు సమయం వృథా కావడంతో విద్యార్థులు పూర్తి స్థాయి పశ్నపత్రం చేయలేక ఇబ్బందులు పడ్డారు. లక్షలు పెట్టి తమ పిల్లలకు నవోదయ సీటు కోసం కోచింగ్ ఇప్పించి పరీక్ష కేంద్రాలకు పంపితే నిర్వాహకుల తీరుతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వెంకటాపురం, వాజేడు మండలానికి చెందిన 112 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో 12మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని సీఐ బండారి కుమార్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య పరిశీలించారు.

భూపాలపల్లి జిల్లాలో..

కృష్ణకాలనీ/ కాటారం : భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ పరీక్ష నిర్వహించినట్లు డీఈవో రాజేందర్ తెలిపారు. భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో 240 మందికి 167 మంది హాజరూ కాగా 73 మంది గైర్హాజరు, కాటారంలో 115 మందికి 92 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.ఆయన వెంట చీఫ్ సూపరింటెండెంట్లు ఉమారాణి, లక్ష్మీ ప్రసన్న, సీఎల్‌వోలు షకీల్ అహ్మద్, రమేశ్, కుసుమ కృష్ణమోహన్, సుదర్శన్ ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ల నిర్మాణానికి నిధులు విడుదల

ములుగు, జనవరి18 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా బస్సు డిపోతో పాటు రెండు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాలకు ఆర్టీసీ బోర్డు ఆమోదం తెలిపింది. ఏటూరునాగారం బస్సు డిపో నిర్మాణానికి రూ.6.28 కోట్లు, ములుగు బస్టాండ్ నిర్మాణానికి రూ.5.11కోట్లు, మంగపేట బస్టాండ్ నిర్మాణానికి రూ.51లక్షలకు కేటాయించింది. కాగా, మంత్రి సీతక్క రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

24 వరకు గ్రామ సభలు

వెంకటాపురం(నూగూరు), జనవరి18 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. 21న ఆలుబాక, బీసీ మర్రిగూడెం, బోదాపురం, బెస్తగూడెం, మరికాల, వెంకటాపురం, 22న బర్లగూడెం, ఎదిర, మొర్రవానిగూడెం పాత్రపురం, 23న నూగూరు, రాచపల్లి, సూరవీడు, ఉప్పేడు వీరాపురం, 24న తిప్పాపురం, రామచంద్రాపురంలో గ్రామ సభలు ఉంటాయని పేర్కొన్నారు.

సమ్మె ఉధృతం చేస్తాం..

కృష్ణకాలనీ, జనవరి 18 : రేపు (సోమవారం) జరిగే చర్చల్లో తమ డిమాండ్లను కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ యాజమాన్యాలు పరిష్కరించకపోతే శాంతియుతంగా చేపడుతున్న సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల చంద్రయ్య హెచ్చరించారు. భూపాలపల్లి, గణపురం ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లారీ యజమానులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసేందుకు పెద్ద ఎత్తున క్యాంపు ఆఫీస్‌కు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొద్ది సేపు క్యాంపు ఆఫీస్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం చంద్రయ్య మాట్లాడుతూ 10 రోజులుగా సమ్మె చేస్తుంటే కోల్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సోమవారం జరిగే చర్చల్లో లారీ యాజమాన్లకు అనుకూలంగా నిర్ణయం రావాలని డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో దొంగలు?

కృష్ణకాలనీ, జనవరి 18 : భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6ఓసీ-2 ఉపరితల గని ప్రాంతంలో సింగరేణి సంస్థకు చెందిన ఇనుప సామగ్రి చోరీకి ప్రయత్నించిన ఐదుగురు దొంగలను శనివారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. గని ప్రాంతంలో సెక్యూరిటీ గార్డును దొంగలు బెదిరించి, ఆయన ఫోన్ తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సెక్యూరిటీ సిబ్బంది చేరుకోవడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో దొంగలకు సంబంధించిన రెండు సెల్ ఫోన్లు కిందపడినట్లు తెలిసింది. సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీ నరేశ్ కుమార్ తెలిపారు. కాగా, పోలీసులు అదుపులోకి తీసుకున్న ఐదుగురిలో కాసీంపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఉన్నట్లు సమాచారం.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పులతో సంఘీభావ ర్యాలీ

కాటారం, జనవరి 18ః మండలంలోని మేడిపల్లి జీపీ పరిధిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం శనివారం డప్పులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టనున్న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా సంఘం మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని వర్గాలకు చెందిన మేధావులు, పెద్దలు మద్దతు తెలపడం సంతోషకరమని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, డివిజన్, మండల నాయకులు అశోక్, బొడ్డు రాజబాపు, గద్దల రమేష్ నీలాల సమ్మయ్య, రాజమల్లు, చిట్యాల సమ్మయ్య, దామెర సమ్మయ్య, బాపు తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలకు సహకరించాలని కేటీపీపీ సీఈకి వినతి

గణపురం, జనవరి 18 : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 20 నుంచి రిలే దీక్షలు చేస్తున్నామని దీనికి సహకరించాలని ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్, కన్వీనర్‌తో పాటు ఆర్టిజన్ జేఏసీ కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

ములుగురూరల్, జనవరి18 : ములుగు మండలం మల్లంపల్లి కిరాణా షాపుల్లో శనివారం ఎస్సై-3 లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఎస్సీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గుట్కా, అంబర్, గంజాయి వంటి ప్రభుత్వ నిషేదిత వస్తువుల అమ్మకాలను చేపట్టవద్దని తెలిపారు.

కళాకారులకు సింగరేణి జీఎం సన్మానం

కృష్ణకాలనీ, జనవరి 18 : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఈసీఐఎల్ కంపెనీ అస్సోంలో జరిగిన కోల్ ఇండియా స్థాయి సాంస్కృతిక పోటీల్లో భూపాలపల్లి ఏరియాకు చెందిన కార్మికులు, కళాకారులు, కూచిపూడి నృత్యంలో కేటీకే-1గని కార్మికుడు ఆడిచెర్ల శ్రీనివాస్, జనరల్ మజ్దూర్ గోల్డ్ మెడల్, అదేవిధంగా భారతీయ జానపద గ్రూప్ డాన్స్‌లో కళాకారులు అడిచర్ల శ్రీనివాస్, ఎం కేశవులు, సురేశ్, రవి, రాజ్‌కుమార్, నరేశ్, విజయ్‌కుమార్ తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. వారిని శనివారం జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్‌వో టు జీఎం కవింద్ర, ఏజీఎం ఐఈడీ జ్యోతి, వెంకటరాంరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ భిక్షమయ్య, ఏరియా అధికార ప్రతినిధి మారుతి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

3కే రన్‌లో యువత పాల్గొనాలి : ఎస్పీ

ములుగురూరల్, జనవరి 18 : రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 21న ములుగు జిల్లాకేంద్రంలో నిర్వహించే 3కే రన్‌లో యువతీ యువకులు పాల్గొనాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల పోలీస్ స్టేషన్‌లో ఆసక్తి గల 18 ఏండ్లు పైబడిన వారు ఆధార్‌కార్డులో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. 21న సాధన స్కూల్ పక్కన ఉన్న ఓల్వో లారీ ఆఫీస్ వద్దకు హాజరు కావాలని సూచించారు. ముఖ్య అతిథిగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరుతారని తెలిపారు. మొదటి విజేతకు రూ.7వేలు, రెండో విజేతకు రూ. 5వేలు, మూడో విజేతకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

సెల్ షాపులో చోరీ

గణపురం, జనవరి 18 : మండలకేంద్రంలో ఓ దివ్యాంగుడి సెల్ షాపులో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.20 వేల విలువైన సెల్ ఫోన్లు, పరికరాలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు హరిలాల్ తెలిపాడు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు.

మెయింటెనెన్స్ చార్జీలు పెంచితేనే లారీలు నడుపుతాం

గణపురం, జనవరి 18 : మెయింటెనెన్స్ చార్జీలు పెంచే వరకూ లారీలు నడిపేదిలేదని మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నం జగ్గారావు అన్నారు. లారీల సమ్మె శనివారం తొమ్మిదో రోజుకు చేరుకోగా ఆయన అసోసియేషన్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం మెయింటెనెన్స్ చార్జీలు పెంచేలా కోల్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యంతో అగ్రిమెంట్ చేసుకున్నట్లు చెప్పారు. దానికి విరుద్దంగా నాలుగేళ్లుగా చార్జీలు పెంచకుండా తమను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేయకపోతే జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని, తమ కుటుంబాలతో కలిసి భారీ ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమ్మె కారణంగా బొగ్గు రవాణా స్తంభించిపోయింది. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంకసాని మల్లారెడ్డి, కార్యదర్శి కొడారి సాంబశివుడు, కోరె అశోక్, బోళ్ల సతీశ్, లారీ యజమానులు దాసరి సంపత్, గంద్రాత్ సురేందర్, లక్కం కుమార్, కొవ్వూరి శ్రీనివాస్, అన్నం భాస్కర్‌రావు, దాసరి సంపత్, పుల్లూరి చలపతిరావు, పేరాల దేవేందర్‌రావు, రామకోటి, పత్తెం రాజు, మార్త సుధాకర్, చెరుకు కుమారస్వామి, పెండెల రఘు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ములుగురూరల్, జనవరి 18 : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ శబరీశ్,